**Eenadu**

# సీఎం పరిశీలనలో వయోపరిమితి పెంపు

పీలేరు, న్యూస్‌టుడే: పోలీసు నియామకాల్లో వయోపరిమితిని 22 నుంచి 25 ఏళ్లకు పెంచే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలనలో ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి చినరాజప్ప వెల్లడించారు. గురువారం చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో పంటల పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల నుంచి ఒత్తిడి వస్తోందని అన్నారు.